ఉష్ణోగ్రత : గరిష్ఠం 39.2 | కనిష్ఠం 15.9

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:29 (గురువారం సాయంత్రం)
సహార్: 5:08 (శుక్రవారం ఉదయం)


కేంద్రం తెచ్చిన రైతు చట్టాన్ని
రద్దు చేయాలి

» రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



చేవెళ్ల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : కేంద్రం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వ్యతిరేకిస్తూ తీర్మానించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ, రైతు రుణ మాఫీ చట్టాలను తీసుకురావాలన్నారు. విద్యుత్‌ను ప్రైవేటీకరించవద్దన్నారు. కౌలు రైతులకు సంక్షేమ పథకాలన్నీ వర్తింపచేయాలని స్పష్టం చేశారు. గతంలో రైతాంగం ఉద్యమించిన ఫలితంగా ఉపసంహరించబడిన రైతు వ్యతిరేక చట్టాలను తిరిగి దొంగదారిలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. జాతీయ వ్యవసాయ విధానం ద్వారా ప్రస్తుతం దేశంలో ఉన్న వ్యవసాయ మార్కెట్లన్నీ కార్పొరేట్ రంగాలకు అప్పగించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అన్యాయం చేయాలని చూస్తే మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నాగిరెడ్డి, ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, శివుడు, నారాయణరెడ్డి, సత్తిరెడ్డి, నరసయ్య, సుభాన్‌రెడ్డి, అంజయ్య, సుధీర్, అమృత ఉన్నారు.

చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



97.7 %

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు విద్యార్థుల హాజరు

జిల్లాలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్షలు తొలిరోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగాయి. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకున్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాలకు రావడంతో పరిసరాలన్నీ రద్దీగా మారాయి. అధికారులు హాల్‌టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను సెంటర్లలోకి అనుమతించారు.

- మొదటి రోజు ప్రశాంతంగా ఎగ్జామ్స్
- 81,966 విద్యార్థులు హాజరు, 1,863 గైర్హాజరు
- ఉదయం 8 గంటలకే సెంటర్ల వద్దకు చేరుకున్న స్టూడెంట్స్
- హాల్‌టికెట్ తీసుకోకపోవడంతో పరీక్ష రాయలేకపోయిన విద్యార్థిని

రంగారెడ్డి అర్బన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో భాగంగా తొలిరోజు తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ పరీక్షలు నిర్వహించారు. 31 ప్రశ్న పత్రాల స్టోరేజీ పాయింట్ల నుంచి పోలీస్ ఎస్కార్ట్‌తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పత్రాలను కేంద్రాలకు తరలించారు. జిల్లా వ్యాప్తంగా 185 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో రూరల్ పరిధిలో 38, అర్బన్ ప్రాంతాల్లో 147 కేంద్రాలున్నాయి. ప్రతీ 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున విధులు నిర్వర్తించారు. ఒక్కో పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారి, అలాగే 145 మంది అసిస్టెంట్ డిపార్ట్‌మెంట్ అధికారులు, 45మంది కస్టోడియన్ అధికారులు, పరీక్షల్లో కాపీయింగ్‌కు అవకాశం కల్పించకుండా 4 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 5 సిట్టింగ్ స్క్వాడ్స్ విధులు చేపట్టారు. మొదటి రోజు ఇంటర్ ఫస్టియర్‌కు

మిగతా 8వ పేజీలో...

ప్రథమ సంవత్సరం విద్యార్థుల వివరాలు

	జనరల్	ఒకేషనల్	మొత్తం
విద్యార్థులు	79,402	4,427	83,829
హాజరు	77,763	4,203	81,966
గైర్హాజరు	1,639	224	1,863



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు

స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేయండి

» జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు

రంగారెడ్డి అర్బన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశించారు. గర్భస్థ పిండ నిర్ధారణ చేసే కేంద్రాలు, నియంత్రణ, చట్టం పటిష్ఠంగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భస్థ పిండ నిర్ధారణ నిషేధిత చట్టంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి రికార్డులు తనిఖీ చేయాలని, నిబంధనలు పాటించని నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



డీసీపీ కార్యాలయం నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న రాచకొండ సీపీ

మహేశ్వరానికి నేడు మంత్రి శ్రీధర్‌బాబు రాక

రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు గురువారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించనున్నారని మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ తెలిపారు. తుక్కుగూడలో ఆధునిక హంగులతో నూతనంగా నిర్మించబోయే డీసీపీ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. అదే విధంగా రావిర్యాల సమీపంలోని జెన్నాయిగూడ వద్ద లెన్స్‌కార్ట్ పరిశ్రమ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ కార్యాలయం నిర్మించే స్థలాన్ని కేఎల్లార్‌తో కలిసి రాచకొండ సీపీ సుధీర్‌బాబు, మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, నందిగామ నర్సింహ్మ, కాకి ఈశ్వర్, సుభాన్‌యాదవ్ పాల్గొన్నారు.



కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు

కల్యాణం.. కమనీయం

వైభవంగా వేణుగోపాల స్వామి పరిణయం

కడ్తాల్, మార్చి5(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చరికొండ వేణుగోపాల స్వామి దేవాలయంలో బుధవారం రుక్మిణిసత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ అర్చకుడు చక్రవర్తి శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో స్వామి వారి మూలవిరాట్‌లను మండపానికి తీసుకువచ్చారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు, కృష్ణాచార్యులు, వేణుచార్యులు, తిరుమల కిరణ్‌చార్యులు స్వామివారి కల్యాణ తంతను జరిపించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, నాయకులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కడారి రామకృష్ణ, పాలకుర్ల రాములు, లాల్‌కోట నర్సింహ్మాగౌడ్, గౌని లక్ష్మయ్య, సత్యశీలారెడ్డి, జంగయ్య, భీష్మాచారి, గోపాల్, మోహన్, సత్యం, వెంకటేశ్, బల్వంత్ రెడ్డి, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

రోడ్డెక్కిన పాడి రైతులు

పెండింగ్ బిల్లులు చెల్లించాలని 'చలో ప్రజాభవన్'

- అడ్డుకున్న కడ్తాల్ పోలీసులు
- పాడి ఆవులతో హైవేపై ధర్నా, రాస్తారోకో
- పోలీసులతో బీఆర్ఎస్ నేతల వాగ్వాదం
- అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు



పాడిఆవులతో చలో ప్రజాభవన్‌కు బయలు దేరిన రైతులు, బీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్, మార్చి5(ఆంధ్రజ్యోతి): ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ బుధవారం విజయ పాడి రైతులు బీఆర్ఎస్ నాయకులతో కలిసి చేపట్టిన చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. కడ్తాల్ నుంచి పాడి ఆవులతో హైదరాబాద్‌కు బయల్దేరేందుకు సిద్ధమయ్యారు. దీంతో పోలీసులు పాడి రైతుల మహా పాదయాత్రను భగ్నం చేశారు. దీంతో హైవేపై పాడి పశువులతో నిరసనకు దిగారు. ఈ సమయంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపు హైవేపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. సీఎం రేవంత్, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, రైతులను పోలీసులు అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీసు స్టేషన్

మిగతా 8వ పేజీలో...

పాల బకాయిల చెల్లింపునకు రూ.50.65 కోట్లు

» ఎంపీ మల్లు రవి

8



లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీదేవి

7



చదువుతోనే సమాజంలో మార్పు

ప్రభుత్వ స్కూళ్లు బలోపేతం చేయాలి : ప్రొఫెసర్ హరగోపాల్

7

అమ్మా.. మూడు నెలల్లో
తిరిగొస్తానని..

విదేశీ చదువుల కోసం వెళ్లి అనంతలోకాలకు

- అమెరికాలో తుపాకీ గుళ్లకు బలైన కేశంపేట యువకుడు
- కొడుకు మృతితో మిన్నంటిన తల్లిదండ్రుల రోదనలు
- మండలంలో విషాదఛాయలు



కొడుకు మరణ వార్త విని రోదిస్తున్న తల్లి రమ

రంగారెడ్డి అర్బన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఉన్నత చదువులతో తన భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని కలలు కన్నాడు. స్వదేశంలో చదువులు ముగిసిన తర్వాత ఆ పై విదేశాలకు పయనమయ్యాడు. తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ అక్కడ ఉన్నత చదువులు కొనసాగిస్తున్నాడు. చివరికి దేశం కాని దేశంలో తుపాకి గుళ్లకు బలై కన్నవారికి కన్నీటిని మిగిల్చాడు. అమ్మా.. మూడు నెలల్లో తిరిగి వచ్చి మీ అందరినీ అమెరికాకు తీసుకువెళ్తానని తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు.



ప్రవీణ్ (ఫైల్)

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు, రమకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు గంప ప్రవీణ్ చదువుల్లో చురుకుగా ఉండేవాడు. బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశయం. ఈ నేపథ్యంలోనే పదోతరగతి, ఇంటర్‌లో ప్రవీణ్ మంచి ర్యాంకులు సాధించాడు. ఇంటర్ పూర్తయిన తర్వాత హైదరాబాద్‌లోని గీతం యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశాడు. అనంతరం అమెరికాలో ఎంఎస్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ దిశగా అడుగులు వేస్తూ 2023 అగస్టులో అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిలో

మిగతా 8వ పేజీలో...

కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు

కొడుకు మరణ వార్త విని ప్రవీణ్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. మరో మూడు నెలల్లో తమ కుమారుడు తిరిగి వస్తాడన్న ఆనందంలో ఉంటే.. ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదంటూ తల్లి రమ విలపిస్తుండటంతో అక్కడున్నవారు కూడా కన్నీటి పర్యంతమయ్యారు. ప్రవీణ్ మృతిచెందిన వార్తతో కేశంపేట మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



హాస్టల్‌ను సీజ్ చేస్తున్న సీఐ జగదీశ్వర్, ఆర్‌ఐ కృష్ణ

మంగల్‌పల్లిలో దీనకార హాస్టల్ సీజ్

» విద్యార్థినిపై అఘాయిత్యం కేసు విచారణ
» ఘటన నిర్ధారణతో సీజ్ చేసిన అధికారులు

ఆదిబట్ల, మార్చి5 (ఆంధ్రజ్యోతి): ఆదిబట్ల మున్సిపల్ పరిధి మంగల్‌పల్లిలోని దీనకార హాస్టల్‌ను రెవెన్యూ, పోలీస్ అధికారులు బుధవారం సీజ్ చేశారు. గత నెల ఈ హాస్టల్‌లో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై ఓ డ్రైవర్ అఘాయిత్యానికి పాల్పడిన విషయం తెలిసిందే. దీనిపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటనపై ఇబ్రహీంపట్నం ఆర్డీవో, ఎమ్మార్వో, పోలీసులు విచారణ చేపట్టారు. హాస్టల్‌లో విద్యార్థినిపై అఘాయిత్యం జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో ఆర్డీవో అనంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం దీనకార హాస్టల్‌ను ఇబ్రహీంపట్నం సీఐ జగదీశ్వర్, రెవెన్యూ అధికారి కృష్ణ, పోలీస్ సిబ్బంది సీజ్ చేశారు.

చేవెళ్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కమ్మెట లో బుధవారం మలక్‌పేట్ యశోద ఆస్పత్రి సహకారంతో ఉచి త వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మం దికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు.

వైద్య శిబిరానికి.. విశేష స్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చిందని వైద్యుడు నవీన్‌కుమార్ తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు మౌనిక, లిఖిత, అశోక్, అమర్, సుష్మ, నాయకుడు శశిధర్‌గౌడ్, గ్రామస్తులున్నారు.

విద్యార్థినికి న్యాయం చేస్తాం

● పరామర్శించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్



విద్యార్థినితో మాట్లాడుతున్న ప్రసాద్‌కుమార్

వికారాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కొత్తగడి బాలికల గురుకులం విద్యార్థిని తబిత బుధ వారం వికారా బాద్‌లో స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కలిసింది. గురుకులంలో జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయనకు వివరించింది. ఘటనపై విచారణ చేయించి తగిన న్యాయం చేస్తానని తబితకు స్పీకర్ హామీ ఇచ్చారు. సం ఘటన పూర్వపరాలు తెలుసుకున్న స్పీకర్.. విద్యార్థినికి ధైర్యం చెప్పారు. బాగా చదువుకోవాలని, ఎలాంటి సమస్యొచ్చినా తనకు తెలియజేయాలని సూచించారు. మెరుగైన వైద్యం చేయిస్తానని భరోసా ఇచ్చారు.

వార్డు ఆఫీసర్ల వేతనాలు పెంచాలి

రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖలో నియమితులైన వార్డు ఆఫీసర్లు తమ వేతనాలను పెంచాలని, ప్రయాణ భత్యాన్ని మంజూరు చేయాలని, ప్రమోషన్లు కల్పించాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. డిగ్రీ విద్యార్హతతో టీజీపీఎస్సీ గ్రూప్-4 ద్వారా వార్డు ఆఫీసర్లుగా నియమితులై తమకు వేతనం 22,240 ఉందని, ఇది ఇంటర్మీడియట్ అర్హతతో కూడిన పోస్టులతో సమాన అని పేర్కొన్నారు. గ్రూప్4 ఉద్యోగుల కంటే మూడు ఇంక్రిమెంట్లు తక్కువగా వస్తున్నాయని వివరించారు. ఫీల్డ్ వర్క్, తనిఖీలు సర్వేలు నిర్వహించిన తమకు ప్రయాణ భత్యం కల్పించాలని కోరారు.

ఇతర రాష్ట్రాల వ్యాపారులతో బీసీలకు నష్టం

● జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యుడు రాజ్‌కుమార్



తాండూరు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి తాండూరులో వ్యాపారాలు చేస్తున్న వారితో స్థానిక బీసీలు నష్టపోతున్నారని జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యుడు రాజ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీ సెలూన్లతో స్థానిక నాయీబ్రాహ్మణులకు పనిదొరకడం లేదని వాపోయారు. గుజరాత్, రాజస్థాన్, బిహార్, హర్యానా తదితర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ వ్యాపారం చేసుకుంటే ఎక్కువ నష్టపోయేది పట్టణ బీసీలేనని ఆవేదన వ్యక్తం చేశారు. అనాదిగా కుల వృత్తులపై ఆధారపడి జీవించే బీసీలు ఇతర పనులు చేయలేక, వేరే ప్రాంతాలకు వలస వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కార్పెంటర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు ఇతర ప్రాంతాల నుంచి రావడంతో స్థానికులు నష్టపోతున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం స్థానికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న డీపీవో జయసుధ

నవాబుపేట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ అన్నారు. బుధవారం పట్టిమీనపల్లి, మాదిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీపీవో మాట్లాడుతూ.. పన్నుల వసూలు చేపట్టాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలుతీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో అనురాధ, ఎంపీవో విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


చెరువును పరిశీలిస్తున్న విద్యార్థులు, ప్రొఫెసర్లు

నీటి సంరక్షణపై అధ్యయనం

మోమిన్‌పేట్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): వెల్చాల్, గోవిందాపూర్ గ్రామాల్లో బుధవారం రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయానికి చెందిన 35 మంది పీజీ విద్యార్థులు వ్యవసాయం, నీటి సంరక్షణపై అధ్యయనం చేశారు. ఉపాధి హామీ పథకం, నాబార్డు నిర్మించిన కుంటల నిర్మాణం, చెక్‌డ్యాంలు, రాతి కట్టడాలను, పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎండీ.లతీఫ్‌పాషా, ఏఈవో పెంటయ్య, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పోచయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎల్పీవో సంధ్యారాణి

తాగునీటి ఎద్దడి రాకుండా

చర్యలు తీసుకోవాలి

కులకచర్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని డీఎల్పీవో సంధ్యారాణి సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను రోజూ చేయించాలన్నారు. వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు. కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో భాస్కర్‌గౌడ్, పీఎస్‌లు పాల్గొన్నారు.


హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే భవిష్యత్తు

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే అని ఏఐ హెచ్‌వోడీ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం వెంకటాపూర్ పరిధి అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన బూట్‌క్యాంప్ హ్యాకథాన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. రానున్న కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో నూతన సాంకేతిక విప్లవం రానుందన్నారు. ప్రతీ విద్యార్థి ఏఐలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. బూట్‌క్యాంప్‌లో ఎల్‌వోటీ, ఏఐ సెక్యూరిటీ, ఏఐ/ఎంఎల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అర్చన, అనిత, రఘు, ప్రణీత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

గణితంలో నాగరాజుకు డాక్టరేట్



ఆదిభట్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మంచాల గ్రామానికి చెందిన జాంగళ్ల నాగరాజుకు గణితంలో డాక్టరేట్ లభించింది. శివయ్య-జయమ్మల కుమారుడు నాగరాజు పదోవ తరగతి, ఇంటర్, ఇంజినీరింగ్, పీజీ అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్ పొందాడు. 'ఆన్‌లైనర్ అండ్ నాన్ లైనర్ కన్వెక్షన్ ఆఫ్ ఎ కూప్లెస్ట్రెస్ ఫ్లూడ్ ఇన్ హారిజంటల్ లేయర్' విభాగంలో పీహెచ్‌డీ చేశాడు. ప్రొఫెసర్ రమేశ్‌బాబు పర్యవేక్షణలో థీసెస్ సమర్పించాడు. దీంతో ఆయనకు డాక్టరేట్ దక్కింది.


మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న భరద్వాజ కాలనీ వాసులు

సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి

మొయినాబాద్ రూరల్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): డ్రెయిన్లు లేక రోడ్లపైనే మురుగు పారుతోందని, దీంతో రోగాల బారినపడుతున్నామని మొయినాబాద్ మున్సిపల్ భరద్వాజ కాలనీ వాసులు అన్నారు. సమస్య తీర్చాలని బుధవారం మున్సిపల్ మేనేజర్ జమీల్‌కు వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. నీటి కోసం పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని మేనేజర్ చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సలీం, ప్రధాన కార్యదర్శి కుమార్, స్థానికులు గప్పార్, జాహంగిర్, రవిరాజసాగర్, నర్సింహులు, రమేష్, జైపాల్‌రెడ్డి, నరేష్, రాఘురాంరెడ్డి, రఘు, అమిత్‌జాదవ్, సాజిద్ పాల్గొన్నారు.


ఆలయం వద్ద హోమంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా కట్టమైసమ్మ ఆలయ వార్షికోత్సవం

మొయినాబాద్ రూరల్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మొయినాబాద్ పరిధి సురంగల్ పెద్దచెరువు కట్టమైసమ్మ ఆలయ రెండో వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. అమ్మవారికి అర్చన, శతసప్త చండీయాగం నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన చేశారు. హోమంలో ఆదాయపు పన్ను శాఖ మాజీ అధికారి రాములు దంపతులు, మల్లేష్‌గౌడ్ దంపతులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. జైపాల్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు మల్లేష్‌గౌడ్, నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు లావణ్యాఅంజిరెడ్డి, భాస్కర్‌చారి, మాజీ ఎంపీటీసీ రమాదేవిరవీందర్‌రెడ్డి, నాయకులు గడ్డం అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లేష్, మైసయ్య, మహేందర్‌రెడ్డి, కొంగరి నర్సింహారెడ్డి, ఈగ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో మార్పు

- విద్యాభివృద్ధికి బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించాలి
- ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయాలి
- ప్రొఫెసర్ జి.హరగోపాల్


మాట్లాడుతున్న హరగోపాల్

షాద్‌నగర్ అర్బన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని, పేదరికం పోతుందని అఖిల భారత విద్యాహక్కు వేదిక అధ్యక్షవర్గ సభ్యుడు, ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద జెడ్పీ పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హరగోపాల్ హాజరై మాట్లాడారు. మొగిలిగిద్ద హైస్కూల్ 150వ వార్షికోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై భవన నిర్మాణానికి రూ.10కోట్లు మంజూరు చేయడం అదృష్టం అని, పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులంతా కృషిచేయాలని కోరారు. 34మంది టీచర్లు పనిచేస్తున్న ఈ పాఠశాలకు గ్రామంలోని ప్రతీ విద్యార్థిని పంపేలా తల్లిదండ్రుల్లో చైతన్యం తేవాలని కోరారు. ఉమ్మడి రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 12శాతం నిధులు కేటాయించే వారని, తెలంగాణతో బడ్జెట్‌లో కేసీఆర్ దానిని ఆరు శాతానికి తగ్గించారని, ఎన్నిసార్లు విన్నవించినా బీఆర్‌ఎస్ పాలకులు పట్టించుకోలేదన్నారు. పొరుగు రాష్ట్రాల మాదిరిగా విద్యారంగానికి 15శాతం నిధులివ్వాలని కోరగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంగీకరించారన్నారు. మొగిలిగిద్దలో ప్రకటనా చేశారన్నారు. ప్రభుత్వ టీచర్లు సైతం స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచి బాగా బోధించేందుకు శ్రమించాలని హరగోపాల్ పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జి.వనమాల మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపుతున్న తల్లిదండ్రులతో మాట్లాడి వారిలో మార్పు తేవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి సహకరిస్తున్న జర్నలిస్టులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. హెచ్‌ఎం ఎస్.జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీచర్లు వెంకట్‌రెడ్డి, రాజు, గ్రామస్తులు జి.శ్యాంసుందర్, రాజమల్లారెడ్డి, మల్లేష్, దయాసాగర్, విజయ్‌కుమార్, శశిధర్, శ్రీశైలం, భవానీశంకర్, వెంకటేష్, పఠాన్‌పాషా, గిర్ని పాషా, ఆర్. సురేందర్, బబ్లూ, రంజిత్, రవి తదితరులు పాల్గొన్నారు.

ముంపు కష్టాలకు చెక్!

రూ.16కోట్లతో చిలుక వాగు ప్రక్షాళన పనులు

- మరో రూ.2కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులు
- కాంట్రాక్టర్‌కు పనుల అప్పగింత
- రెండేళ్లలో శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే

తాండూరు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణవాసుల వరద కష్టాలకు చెక్ పడనుంది. వానకాలంలో వరదల నివారణకు ప్రణాళిక సిద్ధమైంది. 25ఏళ్లుగా వానకాలాల్లో వరదలతో ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలకు వచ్చే వానకాలం నుంచి ఆ కష్టాలు దూరం కానున్నాయి. శాశ్వత పరిష్కారం కింద తుఫాన్, నీటి కాలువల నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ అడ్మిన్‌స్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్‌మెంట్ టీయూఎఫ్ఐడీసీ కింద రూ.16కోట్లు మంజూరు చేశారు. కాంట్రాక్ట్‌ను హైదరాబాద్‌కు చెందిన సంస్థ దక్కించుకుంది. సీపీసీటీ, సీపీహెచ్‌ఈఈవో, ఎన్జీటీ నిబంధనల మేరకు కాల్వ నిర్మాణం చేపడుతారు. మొదటి దశలో కాల్వను 1.3కి.మీ నిర్మిస్తారు. హైదరాబాద్ రోడ్డులో


పాత కుంట


వానకాలంలో నీట మునిగిన ఆదర్శనగర్ కాలనీ(ఫైల్)

పనులు ప్రారంభమవుతాయి. సాయిపూర్, గ్రీన్‌సిటీ మీదుగా చిలుకవాగును పాత తాండూరు వరకు తుఫాను నీటి కాల్వ(నాలా) నిర్మిస్తారు. ముంపు తీవ్రత తగ్గించేలా కాలువల బౌట్‌ఫ్లోల వద్ద వాటి విస్తీర్ణాన్ని పెంచి నిర్మిస్తారు.

తరచూ జలమయమయ్యే కాలనీలు..

ఆదర్శనగర్, గ్రీన్‌సిటీ, సాయిపూర్, టీచర్స్ కాలనీ, మార్కెండేయనగర్, వినాయక టెంపుల్ ఏరియా, భవానీనగర్, రాయల్‌కంట, హైదరాబాద్ రోడ్డు మార్గాల్లో తరచూ వరదలతో సమస్య ఉత్పన్నమవుతోంది. ఈ కాలనీల గుండా మురుగు కాల్వ నిర్మాణం చేపడతారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ కాలనీ వినాయక ఆలయం నుంచి కాలువ నిర్మిస్తారు. ఈ ప్రాంతంలో డ్రెయిన్ల నిర్మాణానికి రూ.4.5కోట్లు అంచనా సిద్ధం చేశారు. ప్రస్తుతం రూ.2 కోట్లు మంజూరయ్యాయి. 450మీటర్ల మురుగు కాల్వ నిర్మిస్తారు.

వెనువెంటనే రెండో విడత పనులు

మంజూరైన నిధులతో చేసే పనులు పూర్తయ్యేలోపు రెండో విడత నిధులను రాబట్టాలని నిర్ణయించారు. సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.30కోట్ల నుంచి రూ.35కోట్లు అదనంగా అవసరమని తేల్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడి ఈ నిధులను సాధించినట్టు తెలుస్తోంది.

వరద ముంపు లేకుండా చూస్తాం



దశాబ్దాలుగా తాండూరు పట్టణానికి వరదముంపు ప్రధాన సమస్యగా మారింది. కొద్దిగా వర్షం పడితే కాలనీలు జలమయమవుతున్నాయి. రానున్న వానకాలం నాటికి ఈ సమస్యను 80శాతం వరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించి ఈ నిధులు సాధించాను. కాలనీల ముంపు సమస్య శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రణాళిక సిద్ధం చేశాం. రెండేళ్లలో నాలాల పనులన్నీ పూర్తి చేస్తాం.

\- మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్యే, తాండూరు


ఏఐ బోధనను పరిశీలిస్తున్న బెంగళూరు బృందం, డీఈవో

ఏఐ బోధనను పరిశీలించిన

బెంగళూరు బృందం

దోమ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొంపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను బుధవారం బెంగళూరు బృందం, డీఈవో రేణుకాదేవి సందర్శించి ఏఐ బోధనను పరిశీలించారు. స్టడీలో వెనకబడిన విద్యార్థులను ఈ విధానంతో మెరుగుపర్చవచ్చన్నారు. ఈ విధానంతో బోధన విద్యార్థులకు సులభంగా అర్థంఅవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, హెచ్‌ఎం ఎండీ షఫీ, సీఆర్పీ వెంకటేశ్, టీచర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

తలకొండపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని గట్టిప్పలపల్లి జేఏసీ నాయకులు ప్రకటించారు. తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవారంతో 124వ రోజుకు చేరాయి. జేఏసీ నాయకులు, యువకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. 11 పంచాయతీలను కలిపి గట్టిప్పలపల్లిని మండలం చేయాలని జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్‌చైర్మన్ శరత్‌చంద్ర, ఆంజనేయులుగౌడ్, కార్యదర్శి అనిల్ కోరారు. రాష్ట్రప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే మండలాల జాబితాలో గట్టిప్పలపల్లిని చేర్చాలని వారు డిమాండ్ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


మూడుచింతలపల్లి: కేశవరంలో భూమిపూజ చేస్తున్న వజ్రేష్‌యాదవ్

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఘనాపూర్, ఫికర్‌టెక్య, లింగాపూర్ తండాల్లో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్య స్థాపనే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేనిది తాము 14 నెలల్లో చేసి చూపామన్నారు. ఘనాపూర్‌లో 70ఇళ్ల నిర్మాణాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని 27ఇళ్లకు భూమిపూజ చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, ఇన్‌చార్జి మేనేజర్ కవిత, మహేష్‌గౌడ్, పావని, మమత మహేష్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి, మశ్చేందర్‌రెడ్డి, ముత్యాల్ యాదవ్, అమరేందర్, పరమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

మూడుచింతలపల్లి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. కేశవరంలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజకు ముఖ్య అతిథిగా వచ్చారు. కేశవరానికి 105ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అనంతరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌతమి, ఏఎంసీ చైర్మన్ నర్సింహులుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, జగన్నాథం, హన్మంతరెడ్డి, అఖిలేష్‌రెడ్డి, బస్వారెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నరేందర్‌రెడ్డి, నాయకులు

కొడంగల్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు వెంటనే విడుదలచేయాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. కొడంగల్‌లోని కడ కార్యాలయంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు మాజీ సర్పంచ్‌లు, నాయకులతో కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచ్‌లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, తెచ్చిన అప్పులకు మిత్తీలు కట్టలేక మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, మధుసూదన్‌యాదవ్, దామోదర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శేరి నారాయణరెడ్డి, మహిపాల్‌రెడ్డి, దేశ్యనాయక్ తదితరులు ఉన్నారు.


లక్ష్మారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ప్రభాకర్‌రెడ్డి, అఫ్జల్‌బేగ్

నేదునూరును మున్సిపాలిటీలో కలపాలి

రంగారెడ్డి అర్బన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న మున్సిపల్ కార్పొరేషన్‌లో నేదునూరు గ్రామాన్ని కలపాలని మాజీ వైస్ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమరేందర్‌రెడ్డి, అఫ్జల్‌బేగ్, పాండురంగారెడ్డి కోరారు. ఈ మేరకు వారు బుధవారం కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీల పేరుతో ఏర్పాటు చేస్తున్న కార్పొరేషన్‌లో తమ గ్రామాన్ని ఎందుకు కలపడం లేదని వారు వాపోయారు. దీనిపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాలని లక్ష్మారెడ్డిని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాకేశ్‌రెడ్డి, సురేష్, దర్శన్, కృష్ణానాయక్, వెంకటయ్య, మహేందర్, పాండు, భిక్షపతి, శ్రీరాములు, నరసింహ, రమేష్, భాస్కర్, నాని, శ్రీకాంత్, వెంకటేష్, దామోదర్, ప్రభాకర్, రవి పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో పాండు

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

ఆమనగల్లు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఒత్తడికి లోనుకాకుండా ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎంఈవో పాండు, టీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ కర్రి సుదర్శన్, సంఘ సేవకుడు పాపిశెట్టి రాము అన్నారు. త్వరలో పదోతరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ఆమనగల్లులోని మానస గార్డెన్‌లో బుధవారం తెలంగాణ సామాజిక స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య వక్తలు మాట్లాడుతూ.. ఆత్మస్థైర్యమే విజయానికి సోపానమన్నారు. ర్యాంక్‌ల కోసం పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి చేయొద్దన్నారు. బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ విద్యార్థిని క్రిస్టినా షారోన్ మొదటి, వివేకా విద్యాభారతి హైస్కూల్ విద్యార్థిని వైష్ణవి రెండో బహుమతి, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థిని లహరి మూడో బహుమతి సాధించారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ రాజు, సెన్సార్ బోర్డు మెంబరు చంద్రశేఖర్, తెలంగాణ ఫిలిం డ్యాన్సర్ యూనియన్ నాయకుడు ప్రభుశంకర్, ట్రస్మా నాయకులు శివలింగం, అల్లాజీగౌడ్, టీచర్లు శర్మ, మహమూద్, శ్రీశైలం, శివ, సాయి, ధనుశ్, శివరాజ్ పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న శ్రీదేవి

రంగారెడ్డి జిల్లా కోర్టులు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీదేవి సూచించారు. న్యాయసేవాధికార సంస్థలో బుధవారం ఆమె మాట్లాడుతూ.. జాతీయ న్యాయసేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మార్చి 8న రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్టుల్లో లోక్‌అదాలత్ నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే కోర్టు ముందుకు రాని కేసులు, పెండింగ్ కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్‌అదాలత్‌లో కేసు దాఖలు చేస్తే కోర్టు రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్‌కు పంపి కేసు పరిష్కారమైతే కోర్టులో చెల్లించిన ఫీజు పార్టీలకు తిరిగి చెల్లిస్తామన్నారు. లోక్ అదాలత్‌లతో సమయం, డబ్బు వృథా కావని అన్నారు. లోక్‌అదాలత్‌లో రాజీకి ఆస్కారం ఉండే క్రిమినల్, సివిల్ కేసులు, కుటుంబ తగాదా, డబ్బు రికవరీ కేసులు, మోటార్ వెహికిల్/యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్‌బౌన్స్ కేసులను పరిష్కరించుకోవచ్చని ఆమె వివరించారు.


ఆమనగల్లు: హాల్‌టికెట్ నంబర్ చూసుకుంటున్న విద్యార్థులు


మొయినాబాద్ రూరల్: పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థినులు


శంకర్‌పల్లి: ఆదర్శ పాఠశాల కేంద్రం వద్ద ఎంపీడీవో వెంకయ్యగౌడ్


షాద్‌నగర్ అర్బన్: పరుగో పరుగు

97.7 %

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు విద్యార్థుల హాజరు శాతం


కందుకూరు: ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రం వద్ద క్యూలో విద్యార్థులు

(5వ పేజీ తరువాయి)

సంబంధించి మొత్తం 83,829 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా.. 81,966 మంది హాజరయ్యారు. 1,863 మంది గైర్హాజరయ్యారు. ఏ సెంటర్‌లోనూ మాస్ కాపీయింగ్ జరగలేదని అధికారులు వెల్లడించారు. సీసీ కెమెరాల నిఘానేత్రం మధ్య పరీక్ష జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. సమీపంలోని జిరాక్స్ సెంటర్‌లను మూసివేయించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను లోనికి అనుమతించలేదు. ఒక్కో పరీక్ష సెంటర్ వద్ద బందోబస్తుకు ఇద్దరు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేశారు. కేంద్రాల వద్ద ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లతో పాటు అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపించారు.


షాద్‌నగర్: విద్యార్థినులకు సహకరిస్తున్న లేడీ కానిస్టేబుల్

పరీక్ష రాయకుండానే..

ఫరూక్‌నగర్ మండలం గంట్లవెల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని కీర్తన షాద్‌నగర్‌లోని జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఈ విద్యార్థిని హాల్‌టికెట్ తీసుకోలేదు. పరీక్ష సెంటర్ ఎక్కడ పడిందనే విషయం కూడా తెలియదు. పరీక్ష సమయం 10 నిమిషాల ముందు తాను చదువుతున్న జూనియర్ కాలేజీకి చేరుకుంది. ఆ విద్యార్థి పరీక్ష రాసే సెంటర్ మరోచోట పడింది. హాల్‌టికెట్ కోసం కళాశాల అధ్యాపకులు తీవ్ర ప్రయత్నం చేశారు. సమయం మించిపోవడంతో చివరకు ఆ విద్యార్థి పరీక్ష రాయకుండానే ఇంటి బాట పట్టింది.

నేటి నుంచి సెకండియర్ పరీక్షలు

నేటి నుంచి ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి ఇంటర్మీడియట్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 185 పరీక్ష కేంద్రాల్లో 78,395 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

తల్లిదండ్రులకూ పరీక్షే..

మొయినాబాద్ రూరల్ : ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాయడానికి విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులూ సెంటర్ల వద్దకు వచ్చారు. పరీక్ష రాయడానికి వారి పిల్లలు సెంటర్‌లోకి వెళ్లడంతో వారు బయట వేచిఉన్నారు. ఎండ దంచికొడుతుండటంతో చెట్ల కింద, గోడల వెంట కూర్చొని అవస్థలు పడ్డారు. మండలంలోని ఎన్టీఆర్ కళాశాల పరీక్ష కేంద్రం వద్ద కనీసం నీటి సౌకర్యంగా కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు.


యాచారం: డీసీఎంలో వచ్చిన గురుకుల కళాశాల విద్యార్థినులు


చేవెళ్ల: విద్యార్థినులను చెక్ చేస్తున్న సిబ్బంది


ఇబ్రహీంపట్నం/ఆదిభట్ల: టీఎస్‌డబ్ల్యూఆర్‌ఐఈఎస్ కాలేజీ వద్ద..

క్రైం కార్నర్

ఆలయంలో చోరీకి యత్నం

రంగారెడ్డి అర్బన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): సోమలింగేశ్వర ఆలయంలో హుండీ చోరీకి యత్నించిన వ్యక్తిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన జిల్లేడు చౌదరిగూడ మండలం రావిర్యాలలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. రావిర్యాల గ్రామానికి చెందిన సాయికుమార్ బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు ఆలయంలోకి చొరబడి హుండీలో నుంచి డబ్బులు కాజేసేందుకు యత్నించగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

మహిళ అదృశ్యం

చేవెళ్ల, మార్చి5 (ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైనట్లు స్థానిక ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన మంజుల(35) గత నెల 28న ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. మంజుల తల్లి పోచమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

చేవెళ్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం శంషాబాద్ మండలం కేశంపేట బైపాస్ జంక్షన్‌లో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం కడియాల కుంట తండా పంచాయతీ పరిధిలోని తిమ్మాజిపల్లి తండాకు చెందిన మూడవత్ శంకర్(60) లూనాపై షాద్‌నగర్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా బైపాస్ చౌరస్తాలో హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్ వైపు వెళ్తున్న కంటైనర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శంకర్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. కంటైనర్‌ను గుర్తించేందుకు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

చికిత్స పొందుతూ బీఆర్‌ఎస్ నేత మృతి

ఆమనగల్లు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ ఆమనగల్లు మండల నాయకుడు సాయికిరణ్ రెడ్డి మృతి చెందాడు. స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన సాయికిరణ్‌రెడ్డి(29) ఆమనగల్లులో నివాసముంటున్నాడు. ఈనెల 3న ఆమనగల్లు నుంచి బైక్‌పై విఠాయిపల్లికి వెళ్తుండగా ఫిట్స్ వచ్చి బైక్ అదుపు తప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఉదయం చికిత్స పొందుతూ రెడ్డి మృతి చెందాడు. మృతుడి సోదరుడు సందీప్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సాయికిరణ్‌రెడ్డి మృతి పట్ల పలువురు బీఆర్‌ఎస్ నాయకులు సంతాపం తెలిపారు.

బాలికను వేధించిన యువకుడిపై కేసు

యాచారం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): బాలికను ప్రేమించమని వేధించిన యువకుడిపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మంచాల మండలంలోని రావుల శ్రీకాంత్(29) సోదరి, మరో బాలిక ఇద్దరు క్లాస్‌మేట్స్, వారిద్దరూ తరుచూ తరగతి విషయాలపై ఫోన్‌లో మాట్లాడుకునే వారు. శ్రీకాంత్ తన సోదరి ఫోన్ నుంచి నంబర్ తీసుకొని యాచారం మండలంలోని గడ్డమల్లాయగూడ గ్రామానికి చెందిన ఆ బాలికతో ఫోన్‌తో తనను ప్రేమించాలని కొద్ది రోజులుగా వేధిస్తున్నాడు. అతడి వేధింపులు భరించలేక ఆ బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పింది. దీంతో తల్లిదండ్రులు యాచారం పోలీసులను ఆశ్రయించారు. సదరు యువకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

మొయినాబాద్ రూరల్, మార్చి5(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని మొయినాబాద్ సీఐ పవన్‌కుమార్ కోరారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని భరధ్వాజ కాలనీ అసోసియేషన్ సభ్యులు బుధవారం సీఐ పవన్ కుమార్‌రెడ్డిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నగర శివారు ప్రాంతం కావడంతో కాలనీలు పెరిగిపోయాయని, అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా కొన్ని కాలనీలు మారాయని పేర్కొన్నారు. భరధ్వాజ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు సయ్యద్ సలీం, ప్రధాన కార్యదర్శి బ్యాగరి కుమార్, సభ్యులు గఫర్, జహంగీర్, రవిరాజసాగర్, నర్సింహులు, రమేశ్‌నాయక్, జైపాల్‌రెడ్డి, నరేశ్, రాఘురాంరెడ్డి, రఘు, అమిత్‌జాదవ్, సాజిద్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కడ్తాల్, మార్చి5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ముత్తి ముసలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి వెంకటేశ్ రూ.3 వేలు, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గంప వెంకటేశ్ రూ. 2వేలు తక్షణసాయం అందజేశారు. నాయకులు మంగళపల్లి నర్సింహ, వెంకటేశ్, సురేశ్, మహేశ్, మల్లేశ్, వేణు, రాములు, అంజయ్య, సాయి, భాస్కర్, శ్రీను, తదితరులు ఉన్నారు. అలాగే జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు, దశరథ్‌నాయక్, మాజీవైస్ ఎంపీపీ ఆనంద్ రూ.5 వేలు, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ రెడ్డి రూ.5 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. నర్సింహ, పాండు, వెంకటేశ్, అంజి, మహేశ్, దాసు, కృష్ణ, శ్రీను, వెంకటేశ్ ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

యాచారం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్లు తప్పుదారి పట్టించి డబ్బు కాజేస్తున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు, ఎస్సై తేజంరెడ్డి సూచించారు. బుధవారం మేడిపల్లి శివారులో వాహనాలను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. యువత చడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. మహిళలను ఎవరైనా వేదిస్తే 100కు కాల్ చేసి సమాచారమందించాలని కోరారు.

మల్లన్న కల్యాణానికి విరాళం

రంగారెడ్డి అర్బన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): నందిగామ మండలంలోని దేవుని మామిడిపల్లిలో ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు మల్లన్న కల్యాణాన్ని ఆలయంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జినుకుంట్ల నవీన్‌గౌడ్ రూ.లక్షా 30 వేల విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కల్యాణ మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఆరోగ్యంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సదస్సులో మాట్లాడుతున్న ఏసీపీ రాజు

ఆదిభట్ల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవి రాజు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో జె.వి వెంకటరామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య, వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలన్నారు. వయస్సుకు సంబంధం లేకుండా రోగాలు వస్తున్నాయన్నారు. విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు. స్మోకింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జాన్సన్, మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మంకల శేఖర్‌రెడ్డి, డాక్టర్ మంజుల, జగన్, జెవిఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ రాములు పాల్గొన్నారు.

ఘనంగా చెన్న కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు


కిషన్ రెడ్డిని సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

కడ్తాల్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్, మాల్టా జిల్లా చైర్మన్ చెన్నకిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ జోన్ సమావేశం సందర్భంగా నిర్వహించిన జన్మదిన వేడుకల్లో క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నకిషన్ రెడ్డి కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఆయనను సత్కరించి అభినందించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు గుర్రం కేశవులు, అర్థం మనోహర్, భిక్షపతి, రాంరెడ్డి, కండె సత్యం, నటరాజ్ యాదయ్య, కొండల్ రెడ్డి, చంద్రశేఖర్, నర్సింహ, చేగూరి వెంకటేశ్, బీచ్యనాయక్, పాషా, మహేశ్ ఉన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి


శంకర్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు గదులు నిర్మించిన దాతలు

శంకర్‌పల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జడ్‌ఎఫ్ టెక్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణస్వామి జంబునాథన్ సూచించారు. శంకర్‌పల్లి బాలుర ప్రాథమికోన్నత పాఠశాలలో హైదరాబాద్ టైటాన్స్ రౌండ్ టేబుల్ 303, రౌండ్ టేబుల్ ఇండియా ఆధ్వర్యంలో జెడ్‌ఎఫ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఆర్థిక సహకారంతో రూ.30 లక్షలతో మూడు తరగతి గదుల నిర్మాణం, చందిప్ప ప్రాథమికోన్నత పాఠశాలలో జలదంకి వెంకటకృష్ణ ఆర్థిక సహకారంతో రూ.7 లక్షలతో తరగతి గది నిర్మాణం చేపట్టగా బుధవారం ప్రారంభించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే 50 అదనపు తరగతి గదులు నిర్మించినట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధులు శివరామ్‌కుమార్, సుధీర్ నరిశెట్టి, ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి


సీసీ రోడ్డును పరిశీలిస్తున్న మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, తదితరులు

రంగారెడ్డి అర్బన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్ అన్నారు. నందిగామ మండలంలోని బండోనిగూడ నుంచి మద్దూరు వరకు చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని బుధవారం స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత నాయకులు సొంత ప్రయోజనాల కోసం పనిచేశారని, కాంగ్రెస్ ప్రజల కోసం పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పసుల బుచ్చయ్య, రాజు, శ్రీశైలం, మల్లేష్, పాండు, ఆంజనేయులు, కుమార్ పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

రంగారెడ్డి అర్బన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): చౌదరిగూడ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద బుధవారం పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లకేరి హనుమాన్ ఆలయం వద్ద నుంచి లాల్‌హాడ్ వైపు బొలెరో వాహనంలో గడ్డి నింపుకొని వస్తున్న వాహనానికి విద్యుత్ వైర్లు తగలడంతో వరి గడ్డి కాలిపోయింది. విద్యుత్ షాక్‌తో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ వైర్లను సరి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్రామిరెడ్డి

పార్టీ మారితే అమ్ముడుపోయినట్టా?

మాజీ జెడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి

షాద్‌నగర్ అర్బన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): పరిస్థితులను బట్టి పార్టీలు మారడమనేది సహజమని, అంత మాత్రాన డబ్బులు తీసుకున్నట్టా అని ఫరూఖ్‌నగర్ మాజీ జెడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. డబ్బులు తీసుకుని బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారని బీఆర్‌ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. టీడీపీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కూడా తెలంగాణ ఉద్యమంలో చేరారని, ఆయన కూడా డబ్బులు తీసుకున్నట్టా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారుడిగా బీఆర్‌ఎస్ అభివృద్ధి కోసం రేయింబవళ్లు శ్రమిస్తే, తనపైననే సొంత పార్టీ నాయకులు దాడులకు తెగబడినప్పుడు ఎక్కడపోయారన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, డైరెక్టర్ కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు నర్సింహ, జాంగారి రవి పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి



తుమ్మలూరు పాఠశాలకు బెంచీలు బహూకరిస్తున్న సభ్యులు

రంగారెడ్డి అర్బన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థుల అభ్యున్నతికి మ్యాక్ ఓనర్స్ అసోసియేషన్ కృషి చేస్తుందని అసోసియేషన్ సభ్యుడు సింహారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరంలోని తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకు పలురకాల సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జగన్నాథరాజు, జెఎస్‌ఎన్ రెడ్డి, నాగేశ్వర రావు, చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు యాదగిరి, బాబు పాల్గొన్నారు.

ఇఫ్తార్ స్నేహ బంధానికి ప్రతీక


ఇఫ్తార్ విందులో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

చేవెళ్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఇఫ్తార్‌విందు స్నేహ బంధానికి ప్రతీక అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బుధవారం శంషాబాద్ మాజీ ఉప సర్పంచ్ శంషుద్దీన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల వారు కలసిమెలసి పండుగలు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దూడల వెంకటేశ్‌గౌడ్, కన్సిలర్లు సంజయ్‌యాదవ్, జాంగీర్‌ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ సురేష్‌గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువులను జాగ్రత్తగా చూసుకోవాలి

శంకర్‌పల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మహారాజ్‌పేట్ పశు వైద్యాధికారి శ్రావణిగౌడ్ తెలిపారు. కాకర్లగుట్ట తండాలో బుధవారం సత్యసాయి బాబా ట్రస్టు ఆధ్వర్యంలో 195 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, నట్టల మందులు ఇవ్వగా, పాలిచ్చే గేదెలు, ఆవులకు కాల్షియం మాత్రలు వేసినట్లు తెలిపారు. సత్యసాయి బాబా ట్రస్టు సైంటిస్టు డాక్టర్ రామన్న, సిబ్బంది ఉన్నారు.

అమ్మా.. మూడు నెలల్లో తిరిగొస్తానని..

(5వ పేజీ తరువాయి)

ఎంఎస్‌లో సీటు సంపాదించాడు. 2024లో ఎంఎస్ మొదటి సంవత్సరం పూర్తి చేశాడు. ఈ ఏడాది మేలో ద్వితీయ సంవత్సరం కూడా పూర్తి చేసి అమెరికాలోనే స్థిరపడాలని నిర్ణయించుకున్నాడు.

పార్ట్ టైం జాబ్ చేస్తూ..

ప్రవీణ్ అమెరికాలో ఉంటూ డబ్బుల కోసం తన తల్లిదండ్రుల మీద ఆధారపడకూడదని తనుండే మిల్వాకి రాష్ట్రంలో ఒక స్టోర్‌లో పార్ట్ టైం జాబ్ చేస్తున్నాడు. ఉదయం కాలేజీకి వెళ్తూ సాయంత్రం జాబ్ చేసేవాడు. రోజువారి మాదిరిగా మంగళవారం కూడా ప్రవీణ్ స్టోర్‌కు వెళ్లాడు. అదే సమయంలో కొందరు నల్లజాతీయులు స్టోర్‌లో చొరబడ్డారు. వారిని అడుకునేందుకు ప్రవీణ్ ప్రయత్నించగా దుండగులు తుపాకులతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. విషయాన్ని తెలుసుకున్న అక్కడి పోలీసులు ప్రవీణ్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ప్రవీణ్ మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో బుధవారం తెల్లవారుజామున 2.55గంటలకు మిల్వాకి పోలీసులు ప్రవీణ్ తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

రోడ్డెక్కిన పాడి రైతులు

(5 పేజీ తరువాయి)

ఎదుట కూడా నిరసన తెలిపారు. ఆ తర్వాత సొంత పూచికత్తుపై అరెస్ట్ చేసిన వారిని పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ... కడ్తాల పాలశీతలీకరణ కేంద్రం పరిధిలోని 4 వేల మంది రైతులకు సంబంధించి రూ20 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాడిరైతులకు బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని వారు ఆరోపించారు. పాల బిల్లులను చెల్లించకపోతే అసెంబ్లీతోపాటు మంత్రులు, ఎమ్మెల్యే ఇళ్ల ముట్టడికి కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, పాడి రైతులు గోపాల్, రంగయ్య, రమేశ్, వీరయ్య, శ్రీనివాస్ రెడ్డి, హరిచంద్ నాయక్, తులసీరామ్‌నాయక్, కృష్ణయ్య, రాములు యాదవ్,రాజు, పకీర,నర్సింహ్మా, రామచంద్రయ్య, పాండు, మహేశ్,మల్లేశ్, పవన్,అంజి, శ్రీశైలం, బాబా, రమేశ్, సర్య, రవి, శ్రీను, కుమార్,శ్రీకాంత్, చందర్, మల్లేశ్, రమేశ్, నాగార్జున, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాల బకాయిల చెల్లింపునకు రూ.50.65 కోట్ల కేటాయింపు

ఎంపీ మల్లు రవి

ఆమనగల్లు, మార్చి5(ఆంధ్రజ్యోతి): విజయ పాడి రైతులకు వారం రోజుల్లో బకాయి బిల్లులు చెల్లిస్తామని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి తెలిపారు. ఇందుకోసం రూ.50.65 కోట్లు విడుదలకు ప్రభుత్వం ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. ఆమనగల్లులో బుధవారం విలేకరులతో ఎంపీ మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాడి పరిశ్రమకు సంబంధించిన నిధులు పక్కదారి పట్టించడం కారణంగానే బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యమైందని ఆయన ఆరోపించారు. పాల బిల్లుల చెల్లింపుల కోసం గతంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రూ.50 కోట్లు అందించడం జరిగిందన్నారు. ఒకటి రెండు రోజుల్లో మరో రూ.50 కోట్లు విడుదల చేసి రైతుల ఖాతాలలో జమచేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో నాయకులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, గూడురు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జగన్, మానయ్య, శ్రీశైలం, కృష్ణనాయక్, ఖలీల్, ఖాదర్, శ్రీకాంత్, ఫరీద్ పాల్గొన్నారు.